సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 22 | మే | 2024 | పేజీలు : 10


## పురుగుల మందు డబ్బాతో బాధితుడి నిరసన



2 లో





# పల్లెల్లో మొదలైన కాంగ్రెస్ పార్టీ గ్రూపు రాజకీయాలు

సమరం మొదలు కాకముందే

కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు

పాత నాయకులకు అవమానం

కొత్త నాయకులకు ప్రోత్సాహం... దృష్టి సారించని అధిష్టానం

పరకాల రూరల్ మే 21 మేజర్ న్యూస్: పరకాల , నడికూడ మండలాల్లోని 24 గ్రామాలలో గ్రామ ప్రథమ పౌరుల సమరం మొదలు కాకముందే పల్లెల్లో గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి. పాత నాయకులకు పలు పార్టీల నుండి పలు హామీలతో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన కొత్త నాయకులకు మధ్య వర్గ విభేదాలతో పల్లెలు భగ్గుమంటున్నాయి. ప్రతి గ్రామంలో గ్రామ ప్రథమ పౌరుల స్థానం కల్పిస్తారని అధిష్టాన హామీలతో పార్టీలో చేరామని మనకు సర్పంచ్ సీటు రావడం ఖాయమని నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన

## జిల్లా అధికారి నిర్లక్ష్యమే కారణమా...?

ఒక ఫైల్ వచ్చి నెల రోజులు అవుతున్న రాలేదని చెప్తున్న అధికారులు

ఆర్మీలో ఉద్యోగాలు వచ్చిన వారి పరిస్థితే

ఇలా ఉంటే మామూలు వాళ్ల పరిస్థితి ఏంటి...?

కలెక్టర్ కార్యాలయంలో అసలేం ఏం జరుగుతుందని

ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు

2 లో



## రేవంత్ రెడ్డిని రైతులు నమ్మే పరిస్థితి లేదు



తప్పుడు వ్యక్తుల్లో రేవంత్ రెడ్డి నెంబర్ వన్ సీఎం అయితే

రెండో వ్యక్తి తీన్మార్ మల్లన్న

విద్యావంతుడైన రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 21, మేజర్ న్యూస్ : రేవంత్ రెడ్డి ని రైతులు నమ్మే పరిస్థితి లో లేరని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మిగతా 2లో..

## పల్లెల్లో మొదలైన కాంగ్రెస్ పార్టీ గ్రూపు రాజకీయాలు ?

మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ నాయకులు వర్గ రాజకీయాలు చేయడంతో పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. పల్లెల్లో ఇలాంటి రాజకీయాలు నడుస్తున్న అధిష్టానం పట్టించుకోకపోవడంతో కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో గ్రామాలలో గ్రూప్ రాజకీయాలతో యువత కూడా పక్కదారి పట్టే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించి గ్రూపు రాజకీయా లు అంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు. పరకాల మండలంలో కాంగ్రెస్ అధిష్టానం రాబోయే గ్రామ సర్పంచ్ ఎన్నికలలో పాత నాయకులకు పట్టం కట్టబెట్టి నా లేక కొత్త నాయకులకే కట్టబెట్టేనా అనే సముచిత ఆలోచనలో 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి కష్టపడ్డ పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరుత్సాహ స్థితిలో సముచిత ఆలోచనలో పడుతున్నారు.

## పురుగుల మందు డబ్బాతో బాధితుడి నిరసన

జనగాం,మే21,(మేజర్ న్యూస్)సూర్య : తన భార్య స్వప్న పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని జనగాం జిల్లా చిల్పూర్ మండల తహశీల్దార్ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని బాధితుడు బోల్ల రాజ్ కుమార్ పురుగుల మందు డబ్బాతో నిరసన చేపట్టారు.మంగళవారం చిల్పూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి తమ పట్టా పాస్ బుక్ ఇండియన్ బ్యాంక్ మల్కాపూర్ లో ఉండగా తహసీల్దార్ ఎలా రిజిస్ట్రేషన్ చేసారని బాధితుడు ప్రశ్నించాడు.వెంటనే స్పందించిన తహశీల్దార్రెండు రోజుల్లో న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో స్థానిక పోలీసులు జోక్యంతో చేసుకొని బాధితుడ్ని నిరసన విరమించేలా చేసారు. ఇదిలావుండగా సంఘటన కు సంబంధించిన సమాచారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కు చేరినట్లు తెలుస్తోంది.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



దుగ్గొండి, మే 21, మేజర్ న్యూస్: దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిమ్మంపేట గ్రా మ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రొట్టె రమేష్, కొలిపాక భాస్కర్ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో దండు శ్రీనివాస్, కొనగండ్ల చిరంజీవి, దండు శంకర్,, సోడరపు బాలయ్య కోమండ్ల సూరారెడ్డి, కొలిపాక వెంటేశ్వర్లు, మేక రాజ్ కుమార్, కోమాండ్ల సమ్మిరెడ్డి , మా మునూరు స్వామి, పొదిలా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని రైతులు నమ్మే పరిస్థితి లేదు




మొదటి పేజీ తరువాయి..

విద్యావంతుడైన రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటితో గెలిపించాలని చీటర్స్‌ను చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు. గతంలో సన్నవడ్లు కాదు దొడ్డ వడ్లను కొనాలని రేవంత్ రెడ్డ డిమాండ్ చేశారని బోనస్ ఇస్తామని చెప్పార ని తెలిపారు. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని అంటున్నా రని పేర్కొన్నారు. అన్ని పంటలు కొనుగోలు చేసి బోనస్ ఇస్తామన్నారు. ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ అంటున్నారని పేర్కొన్నారు. దొడ్డు వడ్లు వేసే వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఎందుకు రేవంత్ ఈ మాట చెప్పలేదన్నారు. రేవంత్ రెడ్డిని రైతులు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఓ మాట తరువాత ఓ మాట మా ట్లాడుతున్నారని పేర్కొన్నారు. తప్పుడు వ్యక్తుల్లో నెంబర్ 1 సీఎం రేవంత్ రెడ్డి అయితే రెండో వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఏం మాట్లాడతాడో ఎవరికి తెలియదన్నారు. సమావేశంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యే లు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, సతీష్ బాబు, జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# జిల్లా అధికారి నిర్లక్ష్యమే కారణమా...?

మహబూబాబాద్, టౌన్, మే21, మేజర్ న్యూస్ (సూర్య): ఈ రోజులో ఒక ఉద్యోగం రావాలంటే ఎంతో కష్టపడితేనే గాని ఉద్యోగం సంపాదించలేం అలాంటిది ఉద్యోగం సంపాదించిన తర్వాత కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల కాపాడుకోలేకపోతున్నామని కొంతమంది ఉద్యోగాలు పొందిన తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాకు సంబంధించిన తొమ్మిది మంది అభాగ్యులు మన దేశం కోసం సేవా చేయాలని అగ్ని వీర్ లో ఉద్యోగులు సంపాదించారు. కానీ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో ఒక జిల్లా అధికారి నిర్లక్ష్యం వల్ల ఉద్యోగాలు సంపాదించిన వారు బలవుతున్నారని అనుకోవాలి. అసలు విషయానికి వస్తే అగ్నివీర్ లో మన జిల్లాకు చెందినవారు ఆర్మీలో 9 మంది సెలెక్ట్ అయ్యారు వారికి మన జిల్లా నుంచి ఎస్.బి ఎంక్వయిరీ చేసి వారు ఎక్కడైతే ఉద్యోగం చేస్తున్నారో ఆ ఏరియాకు మన జిల్లా అధికారులు ఎస్.బి ఎంక్వయిరీ చేసిన పత్రాలను ఉద్యోగం చేసే ఏరియాకు పంపియాల్సి ఉంది కానీ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఒక అధికారి నిర్లక్ష్యం వల్ల ఎస్బి ఎంక్వయిరీ చేసి వచ్చిన ఫైల్ ను నెలరోజుల నుంచి చూడక ఆ ఫైల్ రాలేదని చెప్పడమే కాకుండా ఆ అధికారికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తడం లేదని, ప్రతిసారి ఇలానే చేస్తున్నాడని చివరికి అనుమానం వచ్చి ఇన్ వరడ్స్ లోకి వెళ్లి చూడగా ఫైల్ వచ్చి నెల రోజులు అవుతున్నఇన్వేరట్స్ రూమ్ లోనే ఉందని ఆ ఫైల్ ని చూడకముందే ఆ అధికారి రాలేదని ఎలా నిర్ధారిస్తారని ఉద్యోగాల పొందిన తల్లిదండ్రులు అన్నారు.అగ్ని వీర్ లో ఉద్యోగం వచ్చిన 9 మంది ఉద్యోగులకు ఇప్పటికీ పనిష్మెంట్ గురవుతున్నారని ఎన్నోసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగిన అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇలా నిర్లక్ష్యం వహించడం వల్ల ఉద్యోగాలు పొందిన వారు ఎన్నోసార్ల పనిష్మెంట్ కు గురయ్యారని దానికి కారణమైన అధికారులపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు అన్నారు. దేశానికి ఎంతో సేవ చేయాలని అగ్ని వీర్ లో ఆర్మీ ఉద్యోగాలు పొందిన వారి పరిస్థితి ఇలా ఉంటే ఏమి తెలియని వారి పరిస్థితి చెప్పనక్కర్లేదని ఉద్యోగం పొందిన వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులు జూన్ 10 కల్లా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ పావీణ్య

వరంగల్ టౌన్, మే 21, మేజర్ న్యూస్: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులు జూన్ 10 నాటికి వంద శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కాలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనుల ప్రగతి, మంచినీటి సరఫరా, విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సమర్ధవంతంగా నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన 464 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఇప్పటి వరకు 345 అభివృద్ధి పనులు ప్రారంభమై పూర్తయినాయని, మిగిలిన 112తక్షణమే మొదలుపెట్టి వచ్చే జూన్ 10 కల్లా పూర్తయ్యేలా మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో పనుల పురోగతిపై సమీక్షించి త్వరితంగా పూర్తయ్యేలా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. ఆయా అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఇంకను మిగిలియున్న రూ25 వేల లోపు చిన్న చిన్న పనులైన మరమ్మతులు




టాయిలెట్లు విద్యుత్ సరఫరా, బ్లాక్ బోర్డు, వెంటనే పూర్తి చేయాలన్నారు. మండల సమాఖ్య లచే ఏకరూప దుస్తుల తయారీలో వేగం పెంచి జూన్ 10లోగా విద్యార్థులకు అందించేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని అన్ని మండలాల వారీగా తాగునీటి సరఫరా పై అధికారులతో సమీక్షిస్తూ వేసవిలో తగినంత మంచినీరు అందుబాటులో ఉందని తెలిపారు. మిషన్ భగీరథ నీటితో పాటు స్థానికి నీరు సమృద్ధిగా గ్రామపంచాయతీలో సరఫరా చేయడం జరుగుతున్నదని అధికారులు కలెక్టర్ కు వివరించారు. లికేజీలను అరికట్టడం, ఎప్పటికప్పుడు పంపుసెట్ల మరమ్మతులు చేయాలని ఆదేశించారు. బోరుబావిలు హ్యాండ్ పంపులు, మోటర్లు సక్రమంగా పనిచేసేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. వచ్చే వర్షాకాలానికి లీకేజీ లేకుండా క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయాలని, ఆరోగ్య సమస్యలు రాకుండా వర్షాకాలంలో స్వచ్ఛమైన తాగునీటిని అందించి వైద్య సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆన్నారు.

ఈ సమీక్షలో డిఈఓ వాసంతి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, డిపిఓ కల్పన, నీటిపారుదల ఈ ఈ వెంకట రమణ రెడ్డి, మునిసిపల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్, మెప్మా, ఆర్ డబ్ల్యూ ఎస్, సంభందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నడికుడలో లూటీ అయిన పెద్ద చెరువు



**అధికారులకు హాలిడే అయితే అక్రమార్కులకు జాలిడే**

**సెలవు దినాల్లో కొద్ది నెలలుగా అక్రమార్కుల అక్రమ మట్టి దందా**

**సమాచారం తెలిసిన పెద్ద చెరువు వైపు**

**చూడని అధికార యంత్రాంగం**

**భారీ గుంతలమైన పెద్ద చెరువు**

**బడా బాబుల అండదండలే ఈ ప్రబుద్ధుడికి ఆశీర్వాదాలు**





పరకాల రూరల్ మే 21 మేజర్ న్యూస్: నడి కూడ మండల కేంద్రంలో ఉన్న పెద్ద చెరువు అక్రమార్కుల చేతిలో లూటీ అయింది . గ్రామానికి చెందిన ఓ ప్రబుద్ధుడు బడా బాబుల అధికారుల అండదండలతో జెసిపి ట్రాక్టర్ల సహాయంతో కొన్ని నెలలుగా హాలిడే రోజే అక్రమ మట్టి దందా




నిర్వహిస్తూ గ్రామంలో అవసరం ఉన్నవారికి అధిక రేట్లకు మట్టి విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నాడు. అధికారులకు హాలిడే అయితే సరే ఈ అక్రమార్కుడికి జాలిడే జేబులు నింపుకోవడానికి ఇదే అరుదైన సమయం లెక్క బడా బాబుల అధికారుల అండదండలతో మట్టి దందాకు తెర లేపుతున్నాడు. ఎవరి మామూలు వారికి ముట్ట చెప్పడం వలన ఇతగాడి వైపు కన్నెత్తి చూసిన అధికారులే కరువయ్యారు. ఒకరోజు కాదు రెండు రోజులు కాదు నెలకొద్ది అధికారులకు హాలిడే ఉన్న రోజులలో మట్టి దందా నిర్వహించడం జరుగుతున్నది. దీనిలో అధికారుల ప్రోత్సాహం ఎంతవరకు ఉందో కనబడుచున్నది. చెరువును లూటీ చేస్తూ గుంతల మయం చేస్తూ మట్టి దందా నిర్వహిస్తున్నారని గ్రామ ప్రజలు మండల కేంద్రంలో ఓ అధికారికి సమాచారం తెలిపిన కూడా అది మా శాఖ మాకు రాదు ఆ శాఖకు చేయండి అని వింత సమాధానాలు చెబుతూ దాటి వేస్తున్నారు. అని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. వారు చెప్పిన శాఖకు ఫోన్ చేస్తే స్పందనే ఉండదు. అయితే ఈ తతంగమంతా అన్ని శాఖల అధికారులు అండదండలతోనే ఈ మట్టి దందా నిర్వహిస్తు అన్ని శాఖల అధికారులకు మామూలు ముట్ట చెబుతూ అధిక రేట్లకు మట్టి విక్రయిస్తూ ఈ ప్రబుద్ధుడు మట్టి దందా నిర్వహిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నడికుడ మండల కేంద్రంలో ఉన్న పెద్ద చెరువును జిల్లా అధికారులు పరిశీలించి హాలిడే రోజే మట్టి దందా నిర్వహించిన ఈ అక్రమార్కుడిపై చర్యలు చేపట్టాలని తీసిన మట్టికి ప్రభుత్వ నిబంధన ప్రకారం భారీ జరిమానా విధించాలని గ్రామ ప్రజలు జిల్లా అధికారులను వేడుకుంటున్నారు. లేనియెడలో నడికుడ మండల కేంద్రంలో ఉన్న చెరువులు అన్ని లూటీ అయి గుంతల మాయమై నీరు నిలువ లేకుండా అవ్వడం ఖాయమని జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

### నివాళులు అర్పించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ మే 21 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి ఆధ్వర్యం లో భారతరత్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించినారు.. ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక భారతావానికి పునాదులు వేసి అనగారిని బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశసేవ కోసం బతికిన మహనీయుడు మహానేత అని, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో పి.సి.సి. మాజీ కార్యదర్శి నిరంజన్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు .సుంచు.సంతోష్, తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి .రామచంద్రయ్య, ,వైస్ చైర్మన్ జినుగు.సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెదగాని. సోమయ్య,, బీజాల.అనిల్ కుమార్ దొంగరి .శంకర్,మరియు ,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ ఫలితాలలో ప్రతిభ చాటిన కేసముద్రం స్టేషన్ హైస్కూల్ విద్యార్థులు




కేసముద్రం, మే 21 ,మేజర్ న్యూస్ (సూర్య): కేస ముద్రం స్టేషన్ లోని జడ్పీ హై స్కూల్ కు చెంది న 8వ,తరగతి వి ద్యార్థినిలు బజ్జూరి ఝాన్సీ, మహ మ్మద్ నఫియా నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచి స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు. ఈ విద్యార్థినిలకు 9వ,తరగతి నుండి 12వ తరగతి వరకు సంవత్సరానికి రూ.12 వేలు స్కాలర్షిప్ లభిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కు ఇలాంటి సదుపాయాలు ఉంటాయని,రాబోయే తరగతి విద్యార్థులు ప్రేరణ పొంది చదువుల్లో ముందుకు వెళ్లాలని ప్రధానోపాధ్యాయులు బి. రాజు ఈ సందర్బంగా కోరుతూ ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, కృష్ణవేణి, మధు, యాదగిరి, మద న్మోహన్, శ్రీనివాస్, ముదిగిరి సదయ్య, సురేష్, బోల్లెద్దు చందర్, లక్ష్మి కు మారి, భద్రాసింగ్, శ్రీవిద్య, సత్యనారాయణ, జుబెర్ అలీ తదితరులు అభినందించారు.





## దుబ్బ తండ దుర్గమ్మ పండుగలో పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్ రావు

తొర్రూర్ మే 21 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని, దుబ్బ తండా లో జరిగిన దుర్గమ్మ పండుగ వేడుకల్లో పాల్గొని మాజీ మంత్రి. ఎర్రబెల్లి దయాకర్ రావు , దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసినారు. వేడుకల్లో పాల్గొన్న డా,, సోమేశ్వర్ రావు, జెడ్.పి.టి.సి. మంగళపెల్లి. శ్రీనివాస్, ఎం.పీ.పీ .అంజయ్య, తొర్రురు పట్టణ బి.ఆర్.యస్.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమండ్ల. ప్రదీప్ రెడ్డి,,పట్టణ పార్టీ కార్యదర్శి, కుర్ర.శ్రీనివాస్,బి.ఆర్.యస్.,నాయకులు, ప్రజాప్రతినిధులు, ,పాల్గొన్నారు.



# బీజేపీకి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

## రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు



గీసుగొండ మే 21 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని16వ డివిజన్ ధర్మారంలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ గీసుగొండ కోకన్వీనర్ గట్టి కొప్పుల రాంబాబు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా వాకర్స్ ని,పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు బీజేపీ అభ్యర్థి ప్రేమన్నకు వేయాలని,బీజేపీతోనే అభివృద్ధి,ఉద్యోగావకాశాలు సాధ్యమని తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోదాసి అశ్విన్ కుమార్,జిల్లా కార్యాలయకార్యదర్శి,134 బూత్ ఇంఛార్జి కంది క్రాంతి కుమార్,డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతాల శ్రీనివాస్,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి జాలిగాపు రామ్ ప్రసాద్,బూత్ అధ్యక్షుడు పర్శ నాగరాజు పాల్గొన్నారు.

## 2గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ



గణపురం మే 21 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు దాన బస్తాలను భూపాలపల్లి జిల్లా జంగేడు గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్ గౌడ్ కుమారుడు బుర్ర వినోద్ గౌడ్ మంగళవారం ఆలయానికి దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన శ్రీనివాస్ గౌడ్, వినోద్ గౌడ్ లకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో యాంసాని రాజు, హనుమాన్ మాల ధారణ భక్తులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించండి

## యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పోషాల మహేష్ గౌడ్



గణపురం మే 21 మేజర్ న్యూస్ సూర్య:ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పోశాల మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు తీన్మార్ మల్లన్న అంటేనే పేదవాడు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని అన్నారు ఎన్నో అవంతరాలు అడ్డంకులు ఎదురైన ప్రజల పక్షాన నిలబడి పోరాడగల నాయకుడు అన్నారు తీన్మార్ మల్లన్న చట్టసభల్లో అవకాశం ఇస్తే రాబోయే రోజుల్లో పట్టబద్రులకు అన్ని విధాలుగా అవకాశాలు కల్పిస్తాడని జరగబోయే ఉప ఎన్నికల్లో మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# ఊకల్ నాగేంద్రస్వామికి అభిషేకాలు



గీసుగొండ మే21 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఊకల్ హావేలిలోని నాగేంద్ర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు,అర్చనలు, అభిషేకాలు ప్రత్యేక అలంకరణ నిర్వహించినట్లు ఆలయ అర్చకులు సూదర్శనా చార్యులు, శ్రీహర్ష తెలిపారు. మంగళవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేసినట్లు అర్చకులు తెలిపారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన వీరగోని రాజ్ కుమార్

గీసుగొండ మే21 మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో గీసుగొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్ మంత్రిని కలిశారు.తనకు మన వరాలు వచ్చిన శుభసందర్భంగా మంత్రిని కలిసి స్వీట్ అందించినట్లు రాజ్ కుమార్ తెలిపారు.కార్యక్రమంలో నాయకులు గోనె మల్లా రెడ్డి,వీరస్వామి,కోల ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# రాకేష్ రెడ్డి గెలుపు ఖాయం

## క్లస్టర్ ఇంఛార్జి మహమ్మద్ అజారుద్దీన్



గీసుగొండ మే21 మేజర్ న్యూస్ (సూర్య ): మండలం లోని శాయంపేట (హవేలీ)గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం మహమ్మద్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉప ఎన్నికల సందర్భంగా శాయంపేటలో రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభధ్రులని కోరినట్లుతెలిపారు. కార్యక్రమంలో గీసుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు కొంగర రాజశేఖర్,చంటి,అన్వేష్ పాల్గొన్నారు.

# గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

## అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యా బోధన

## విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు: కళాశాల ప్రిన్సిపాల్ జి.కుమార్



గీసుగొండ మే 21 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024 -25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్య బోధన, ఎన్.ఎస్.ఎస్. సేవా విభాగం, పోటీ పరీక్షలు ఉద్యో గార్దులకు ప్రత్యేక శిక్షణ, అధునాతన కంప్యూటర్ ల్యాబ్ మరియు లైబ్రరీ సౌకర్యంతో పాటు ఉపకార వేతనాలు,ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందిస్తామని అన్నారు.అడ్మిషన్ కొరకు విద్యార్థులు.పదవ తరగతి మెమో,కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు,రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,కళాశాలలో ఇవ్వాలనితెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ప్రిన్సిపాల్ జి.కుమార్ సూచించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



గీసుగొండమే 21 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన గుండ చిన్న రమేష్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి అందచేశారు.కార్యక్రమంలో కమలాకర్, రాంబాబు, మల్లస్వామి, సదానందం, బొందాలు, ఉదయ్ శంకర్, పున్నం, నరసింహారాములు, అశోక్,కోమ్మాలు తదితరులుపాల్గొన్నారు.

# పట్టభద్రుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకను గెలిపిద్దాం

## నిరుద్యోగుల గోడును మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెబుదాం

## బి ఆర్ ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ నాయక్



కొత్తగూడ, మే, 21 ,(మేజర్ న్యూస్ (సూర్య): నిరుద్యోగుల కోసం పాలకులను ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ నాయక్ అన్నారు. ఉద్యోగ, నిరుద్యోగుల కోసం ప్రశ్నిస్తా అని గొప్పలు చెప్పిన తీన్మార్ మల్లన్న అధికార దాహం తో ఎన్నికల భరిలో ఉన్నాడని అన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీ నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ తదితర అంశాలు మరిచినరాని ఆరోపించారు. పట్టభధ్రుల కోసం అలోచించని ప్రభుత్వం పై ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని కోరారు. ఉన్నతమైన విద్యను అభ్యసించిన ఏనుగుల రాకేష్ రెడ్డి చట్టసభల్లో పట్టా భద్రుల సమస్యల పరిస్కారం కోసం పోరాటం,చేస్తాడని,అన్నారు.పట్టభద్రులు బ్యాలెట్ 3వ సీరియల్ నెంబర్ లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పరిశీలన

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్ ,మే 21 , మేజర్ న్యూస్ : జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని పటేల్ గూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను పరిశీలించారు. ఈ





సందర్భంగా తరగతి గదుల్లోని లైట్ లు, ఫ్యాన్ ల నిర్వహణను పర్యవేక్షించారు. మరుగుదొడ్లను పరిశీలించి, వాటిపై రూఫ్ ను, తలుపుల మరమ్మతులను సరైన విధంగా అమర్చాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే తాగునీరు, ప్రహారీ గోడ, గేటు, తదితర మౌలిక వసతులపై ఆరా తీసి, తగిన సూచనలు చేశారు. గుర్తించిన పనులను వేగవంతం చేసి, గడువులోగా పూర్తిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ అధికారుల నిర్లక్ష్యంతో ఉద్యోగాన్ని కోల్పోయిన యువకుడు



కేసముద్రం, మే 21,మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం నారాయణపురం శివారు సపావత్ తండాకు చెందిన జాటోత్ సంతోష్ అనే యువకుడు పోస్టల్ అధికారుల నిర్లక్ష్యంతో ఉద్యోగాన్ని కోల్పోయాడు. కేసముద్రం పోస్ట్ ఆఫీస్ వద్ద మంగళవారం ఆ యువకుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా కోర్టులో కంప్యూటర్ ఆపరేటర్, స్టెనో పోస్టులకు తాను దరఖాస్తు చేసుకున్నానని చెప్పాడు. ఈ పోస్టులకు మెరిట్ ప్రకారం తనకు ఈనెల 16న ఇంటర్వ్యూకు హాజరుకావాలని లేఖను రిజిస్టర్ పోస్ట్ ద్వారా కర్నూలు జిల్లా కోర్టు నుంచి పంపినట్లు తెలిపారు. అయితే ఈ లేఖను సంబంధిత పోస్టల్ సిబ్బంది మంగళవారం మధ్యాహ్నం తనకు గ్రామంలో అందించినట్లు తెలిపారు. పోస్టల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇంటర్వ్యూ తేదీ ముగిసిన తర్వాత లేఖను అందించడం తో తాను ఉద్యోగాన్ని కోల్పోయినట్లు ఆ యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు ఇంటర్వ్యూ కాల్ లెటర్ ఆలస్యంగా అందించిన విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై వరంగల్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు.

# రాకేష్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

### పట్టభద్రులు బిఆర్ఎస్ వైపే

### గీసుగొండ మండల యూత్ అధ్యక్షులు శిరిసే శ్రీకాంత్

గీసుగొండ మే21మేజర్ న్యూస్ (సూర్య): పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాలమేరకు మండలంలోని చంద్రయ్యపల్లి, మచ్చపురం, కొమ్మల, బొడ్డుచింతలపల్లి గ్రామలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గీసుగొండ మండల యూత్ అధ్యక్షులు శిరిసే శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టభద్రుల కోసం నిలబడి,పోరాడే వ్యక్తి రాకేష్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు, కోట ప్రమోద్, మంద రాజేందర్,మచ్చపురం ఎంపీటీసీ కంబాల రజిత కోటి, యూత్ అధ్యక్షులు రాకేష్, బొడ్డుచింతల పల్లి పార్టీ అధ్యక్షులు పోగుల యుగేందర్, బండి రాజు,ఇందూరి ప్రవీణ్,కేదాసి సురేష్,కొమ్మలా యూత్ నాయకులు తాళ్లపెల్లి ప్రసాద్, తాళ్లపెల్లి తిరుమలేష్,



తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో మాజీ ఉప సర్పంచ్ జన్మదిన వేడుకలు




కాటారం ,మే 21 , మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. మంగళవారం హైదరాబాద్ జరిగిన వేడుకల్లో ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు పాల్గొనగా నాయిని శ్రీనివాస్ ముదిరాజ్ కు కేక్ కట్ చేసి స్వీట్ అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య. ప్రైవేట్ హాస్పిటల్ యజమాలు ఎండి రఫీ, సురేష్ రెడ్డి, సమ్మయ్య యాదవ్, కుమారస్వామి యాదవ్, కాంగ్రెస్ అభిమానులు. కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు

# పాఠ్యపుస్తకాల నిల్వ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో



కేసముద్రం, మే 21 ,మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ లోని జడ్పీ హైస్కూల్ నందు ఏర్పాటుచేసిన పాఠ్యపుస్తకాల నిల్వ కేంద్రాన్ని మంగళవారం మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠ్యపుస్తకాలను వివిధ మండలాలకు చేసిన పంపిణీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠ్యపుస్తకాల పంపిణీ జిల్లా మేనేజర్ కొత్త జగన్మోహన్ రెడ్డి వివరాలు తెలుపుతూ... జిల్లాకు మొదటి దశలో రావలసిన 337281 పాఠ్యపుస్తకాలకు గాను నేటికి 302520 చేరినట్లు, అలాగే నోట్ బుక్స్ మొత్తం 243102 కు గాను పూర్తిగా 243102 చేరినట్లు వివరించారు. పంపిణీ కేంద్రం నుండి నేటి వరకు గంగారం కు పాఠ్యపుస్తకాలు 2624, నోట్ బుక్స్ 3453, కొత్తగూడకు పాఠ్యపుస్తకాలు 9417, నోట్ బుక్స్ 4768, గూడూరుకు పాఠ్యపుస్తకాలు 15214, నోట్ బుక్స్ 14113 పంపిణీ చేసినట్లు పాఠ్యపుస్తకాల పంపిణీ జిల్లా మేనేజర్ కొత్త జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి.రామారావు వెంట డాక్టర్ వి. సుధాకర్ ఉన్నారు.

## వీరాంజనేయ స్వామి విగ్రహ పునరుద్ధరణ హనుమాన్ స్వాములు సమీక్ష సమావేశం



పరకాల రూరల్ మే 21 మేజర్ న్యూస్: నడికూడ మండలం చౌటుపర్తి గ్రామంలో కొలువై ఉన్న 62 అడుగుల అభయ వీరాంజనేయ స్వామి విగ్ర హ పునరుద్ధరణ కోసం మంగళవారం ఆంజనేయ స్వామి భక్త బృందం ఆలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 2013 జూన్ 23వ తేదీన ఎంతో మంది దాతల సహాయ సహకారం తో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన స్వామి వారి విగ్రహానికి రంగులు వేయటంతో పాటు, పెద్ద ఎత్తున హోమం నిర్వహించి, భక్తుల సౌకర్యార్థం వసతులు కల్పించా లని ఆంజనేయ స్వామి భక్త బృందం తీర్మాణం చేయడం జరిగింది. రాబోయే హనుమాన్ జయంతి వరకు పూర్తిస్థాయి లో పనులు చేపట్టాలని నిర్ణయిం చారు. గ్రామ మరియు పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు, దాతలు ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.ఎలగటి సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ గూడెం కృష్ణ మూర్తి, గ్రామ పురోహితులు రాయిడి సతీష్ చారి, బొక్క బిక్షపతి,డా. మురళీధర్ రెడ్డి, పురెళ్ళ రంజిత్, తోట సదయ్య, శ్రీను,కె. వినయ్ కుమార్, కర్ర రమణా రెడ్డి, భక్తులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీల పట్టివేత

కాటారం, మే 21, మేజర్ సూర్య న్యూస్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 లారీలను సీజ్ చేసినట్లు కాటారం సీఐ నాగార్జున రావు తెలిపారు. ఎటువంటి అనుమతులు బిల్లులు లేకుండా లారీలలో ఇసుకను తరలిస్తున్నట్టు సమాచారం రావడంతో రెండు లారీలను సోమవారం రాత్రి స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇస్తున్న తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం సిఐ నాగార్జున రావు హెచ్చరించారు.. ఓవర్ లోడ్ తో వెళుతున్న మూడు ఇసుక లారీలకు భూపాలపల్లి డి టి ఓ సాంధాని జరిమానా విధించినట్లు తెలిపారు.



# తొర్రూర్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్

## ప్రెస్ మీట్‌లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొర్రూర్ మే 21 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ ఆఫీసులో జరిగిన ప్రెస్ మీట్ లో ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ మంత్రి మాట్లాడుతూ మోసపూరిత మాటలతో రైతులను ఆగం చేస్తూ పరిపాలన చేతకాక కాలయాపన చేస్తున్న, కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకోబడ్డ, మాజీ మంత్రి.. రైతులు ఎంతైనా వడ్లు పండించుకోండి 500 రూపాయలు బోనస్ ఇచ్చి కొనే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి అని సరిగ్గా నెల రోజుల క్రితం ఏప్రిల్ 21న, నిజామాబాదు లో చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి. కానీ నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ తర్వాత సన్న వడ్లు పండించిన, వారికి మాత్రమే (500) రూపాయల బోనస్ అని మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటనతో అగమ్యాగోచరంగా మారిన రైతుల పరిస్థితి. తెలంగాణలో 90 శాతం మంది రైతులు వేసంగిలో దొడ్డు వడ్లు, మాత్రమే సాగు చేస్తారు. కేవలం 10 శాతం మంది రైతులు మాత్రం వారి కుటుంబ అవసరాల కోసం సన్న వడ్లు, పండించుకొని మిగిలింది అమ్ముకునే వారు ఉన్నారు.

అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి తెలంగాణలో అధిక శాతం దొడ్డు వడ్లు పండుతాయి ,దొడ్డు వడ్ల కు మద్దతు ఇవ్వాలని, నేడు అధికారంలోకి రాగానే కేవలం సన్న వడ్ల కు,మాత్రమే మద్దతు ధర ఇస్తామని అనడం వారి బోగాస్ మాటలకు నిదర్శనం అని ,అసెంబ్లీ ఎన్నికల ముందు కాలేశ్వరం ,ప్రాజెక్టు మీద పెద్ద ఎత్తున అసత్య ప్రచారాలతో అధికారంలోకి ,రాగానే నిపుణుల పర్య వేక్షణలో రిపేర్ చేస్తున్నామని ,ఇప్పుడు అనడం వారి మోసపూరిత మాటలకు ఉదాహరణ. సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై ప్రశ్నించే గొంతుక నేను అని మాయ మాటలు చెప్పి బ్లాక్,మెయిల్ దందా లకు, తెర లేపి డబ్బులు వసూలు చేసిన తీన్మార్ మల్లన్న ,ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్, తమ యొక్క విలువ అయిన ఓటుతో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. పలు అబద్ధపు కథలతో 56 కేసులను ఎనకేసుకున్న ఒక క్రిమినల్ తీన్మార్ మల్లన్న కావాలా మన పట్టభద్రుల ఎమ్మెల్సీ గా అర్హు డా అని ప్రశ్నించారు.. దేశ ప్రముఖ విద్యా సంస్థ అయిన బిట్స్ పిలానీలో ఉన్నత విద్యావంతుడిగా సమాజ సేవకై రాజకీయాల్లోకి వచ్చిన ఒక విజనరీ నాయకుడు ఏనుగుల..రాకేష్ రెడ్డి ,మన పట్టభద్రుల ఎమ్మెల్సీగా అర్హుడా అని విద్యావంతులు ఆలోచించి మరో నలుగురితో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని ,భారత రాష్ట్ర సమితి నిలబెట్టిన ఏనుగుల. రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, భారత రాష్ట్ర సమితి పక్షాన పెద్దల సభకు పంపాల్సిన అవసరం విద్యా వంతులపై ఉన్నదని, ప్రశ్నించే గొంతు గా మారే ఏనుగుల. రాకేష్ రెడ్డి ని గెలిపించాలని ,భారత రాష్ట్ర సమితి తరపున విద్యావంతులను కోరుతున్నామని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

## ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని గెలిపిద్దాం

### చల్లాయువసేన మండల అధ్యక్షులు మంద రాజేందర్



గీసుగొండ మే21 మేజర్ న్యూస్ (సూర్య): పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గీసుగొండ మండల ఎలుకుర్తి గ్రామంలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం మండల ఎమ్మెల్సీ క్లస్టర్ ఇంచార్జి,చల్లా యువసేన మండల అధ్యక్షులు మంద రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ 3వ నంబర్ పై ఉన్న ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను నమ్మే స్థితిలో లేరని బీజేపీ చేసింది ఎం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి చల్లా వేణుగోపాల్ రెడ్డి,సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి,గ్రామ ఇంచార్జి అభిషేక్, గ్రామ ముఖ్య నాయకులు సద్దితిరుపతి రెడ్డి,రఘుపతి రెడ్డి, తిరుపతి రెడ్డి,రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల భూమికి హద్దులు ఏర్పాటు చేయాలి

### మొగిలి రాజ్ కుమార్ యాదవ్



కాటారం, మే 21 , మేజర్ సూర్య న్యూస్: రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బూడిదపల్లి ప్రాథమిక పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రచా ర కో కన్వీనర్ మొగలి రాజకుమార్ యాదవ్ మంగళవారం కాటారం తహసీల్దార్ నాగరాజు కు వినతి పత్రాన్ని అందజేశారు. రేగులగూడెం గ్రామ శివారు సర్వే నెంబర్ 201లోని ఉన్న 0–18 గుంటల భూమిని బూ డిదపల్లి ప్రాథమిక పాఠశాల కు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని తెలిపారు.ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా రెవిన్యూ సర్వేర్ తో హద్దు లు ఏర్పాటు చెయ్యాలని తహసీల్దార్ కు వినతి పత్రం ద్వారా కోరారు.

## 'కార్గిల్ రాంబాబు'కు టీటీఏ ఆహ్వానం

### - సేవా కార్యక్రమాలను మెచ్చిన అమెరికన్ అసోసియేషన్
### - ఈ నెల 24న వాషింగ్ టన్ లో టీటీఏ మహసభ
### - హాజరుకానున్న గాదె రాంబాబు



మరిపెడ, మే 21, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు, కార్గిల్ సెంటర్ వ్యవస్థపక అధ్యక్షుడు గాదె రాంబాబుకు తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ తరపున మహసభకు హాజరవ్వాల్సిందిగా గౌరవ ఆహ్వానం పంపించింది. వాషింగ్ టన్ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ సెంటర్లో అధ్యక్షుడు వంశీ రెడ్డి కంచరకుంట్ల ఆధ్వర్యంలో మే 24 నుంచి 26 వరకు అగ్రరాజ్యంలో నిర్వహిస్తున్న మహాసభలకు ఆయన హాజరు కానున్నారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) ప్రముఖ జాతీయ స్వచ్ఛంద సంస్థ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో, నివసిస్తున్న తెలుగు సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అమెరిక, పలు దేశాల్లో ఈ సంస్థ సమాజ సేవ, అమెరికాలో తెలుగు వారి పరిరక్షణ సంస్కృతి సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతోంది. అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన గాదె రాంబాబు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి వాషింగ్ టన్ లో ఈ నెల 24 నుంచి 26 వతేదీ వరకు జరిగే ఈ మహాసభలకు హాజరవ్వాల్సిందిగా ఆహ్వానం పంపించింది. అమెరికన్ దేశాల్లో అతిపెద్ద సంస్థ అయిన టీటీఏ ద్వైవార్షిక సమావేశానికి పలు దేశాల నుంచి ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు,సామాజిక కార్యకర్తలు ,కళాకారులు, హాజరుకానున్న ఈ సభకు ఆహ్వానం అందటం సంతోషంగా ఉందని,తాను చేసిన సేవలను గుర్తించి ప్రపంచంలోనే పేరు గాంచిన సంస్థ గౌరవంగా పిలువటం తనకు గర్వించదగ్గ విషయమని గాదె రాంబాబు అన్నారు.ఈ అకాడెమియా ఉత్తర అమెరికా,భారతదేశం అంతటా చాలా మంది తెలుగు ప్రజలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు సంస్థ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్త్రీ శక్తి కుట్టు కేంద్రాలను సందర్శించిన అధికారులు



చెన్నారావుపేట మే 21 (సూర్య మేజర్ న్యూస్): స్త్రీ శక్తి కుట్టు కేంద్రాలను వరంగల్ డిఆర్డిఓ కౌసల్య దేవి, అడిషనల్ డిఆర్డిఓ రేణుక దేవిలు సందర్శించారు. మంగళవారం మండలంలోని అమీనాబాద్, జల్లి గ్రామాలలో గ్రామ సంఘాల ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసుకున్న స్త్రీ శక్తి కుట్టు కేంద్రాలను వారు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేసి మన మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ ను మహిళలతోనే కుట్టించాలని మహిళలు సమిష్టిగా ఒక్క దగ్గర ఈ రకంగా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని కుట్టడం ద్వారా పనిలోని మెలకువలను అందరూ నేర్చుకోవడంతోపాటు ఈ కుట్టు పనిలో మరిన్ని అవకాశాలను పొందడానికి ఈ కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. రాబోయే రోజులలో అన్ని ప్రభుత్వ శాఖలు ఇతర సంస్థలతో ఈ కుట్టు కేంద్రాల ద్వారా ఒప్పందం చేసుకొని మహిళలు ప్రతినెల అదనపు ఆదాయాన్ని పొందాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.మరింత నైపుణ్యత, కటింగ్ శిక్షణల కోసం ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు. కుట్టు పని చేస్తున్న మహిళలతో ముచ్చటిస్తూ వారిని మరియు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగల దయాకర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ మంజుల, విఓ ఏలు అస్మా, పర్వీన్, రమ, కోమల, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఏఎస్ఓల బృందం



కాటారం, మే 21, మేజర్ సూర్య న్యూస్ : కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గంగారం ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రాన్ని కేంద్ర సచివాలయ(అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్) ఏ ఎస్ ఓలా బృందం సందర్శించి పర్యవేక్షించారు . గంగారం ఆరోగ్య మందిరంలో ప్రతిరోజు నిర్వహించే వైద్య సేవలు, ఆశాలు ద్వారా నిర్వహించే సేవల గురించి అడిగి తెలుసు కున్నారు . మాతా శిశు సంరక్షణ సేవలు, చిన్నపిల్లల వ్యాధుల నివారణ టీకాలు, టీ బి వ్యాధి , సీజనల్ వ్యాధులు, షుగరు, బిపి వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్శన కార్యక్రమంలో ఏ ఎస్ ఓ లు హిమాన్షు , నిషాన్ సింగ్, నీరజ్ కుమార్ ,వివేక్ కుమార్ , గంగారం ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్ సుమన్ , ఏఎన్ఎం రజిని , పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కర్నాకర్, ఏపీవో వెంకన్న,ఆశా కార్యకర్తలు రజిత,కవిత,కాంత, స్వరూప పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రక్రియను

# పకడ్బందీగా ఏర్పాటు చేయాలి





భూపాలపల్లి రూరల్ మే 21,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా అన్నారు. సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో వరంగల్ ,ఖమ్మం ,నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులతో  ఎన్నికల నిర్వహణపై మంగళవారం జిల్లా కలెక్టర్ భావిష్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా

### జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్ర

ఆయన మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించే పట్టభద్రుల ఉప ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 12, 535 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని ,ఇందు కొరకు 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏపీఓలు ,ఓపిఓల విధులు చాలా కీలకమని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని ఆయన తెలియజేశారు. 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని సాధారణ ఎన్నికల మాదిరి మాక్ పోలింగ్ ఉండదని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్ ఓపెన్ చేసి చూపాలని, బాక్స్ మొత్తం ఖాళీగా ఉండాలని తెలిపారు. ఐడి ఓసి కార్యాలయంలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు .26వ తేదీ మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని అదే రోజు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని మరుసటి రోజు పోలింగ్ ప్రక్రియను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది, శిక్షణ నోడల్ అధికారులు అవినాష్ శామ్యూల్, ఆర్డిఓ మంకీలాల్ డిఎస్పి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



భీమదేవరపల్లి మే 21 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.సీనియర్ నాయకులు కొలుగూరి రాజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.పెద్ద ఎత్తున మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల శాఖ నాయకులు హాజరై రాజీవ్ గాంధీ ఆశయ సాధనకై ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన చేసిన పనుల గూర్చి  కొలుగూరు రాజు ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఆదరి రవీందర్ మండల మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప చంద్రశేఖర్ గుప్తా ఊస కోయిల ప్రకాష్ నగరబోయిన నాగరాజు డబ్బా శంకర్ మహమ్మద్ తఖిల్  వైస్ ఎంపీపీ మాడుగుల ఎజ్ర ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్ మాడుగుల గోపి మొదలగు వారు పాల్గొన్నారు.



### దివంగత మాజీ ప్రధాని

## రాజీవ్ గాంధీ వర్ధంతి

ఇనుగుర్తి మే 22 మేజర్ న్యూస్( సూర్య): దివంగర స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం ఇనుగుర్తి పార్టీ కార్యాలయంలో లో ఘనంగా నిర్వహించారు. నవభారత నిర్మాత భారతరత్న రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఉగ్రవాదులకు భయపడని,మడమ తిప్పని ధైర్యాన్ని,దేశానికి చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సతీష్,గంజి రాజేందర్ రెడ్డి, గుజ్జునూరి బాబురావు,కొట్టం మహేందర్ రెడ్డి,చిన్నాల కట్టయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

మరిపెడ, మే 21,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో అకాల మరణం చెందిన గుండె మహేష్ నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు బొడ్డు వెంకన్న మంగళవారం ఆర్థిక చేయూత అందించారు.నిరుపేదరికంలో ఉన్న వారికి రూ.3వేల ఆర్థిక చేయూతతో పాటుగా 50కేజీల బియ్యం అందించి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.ఆయన వెంట పార్టీ నాయకులు బెత్తమల్ల శ్రీను ,ఉల్లోజు జానయ్య, గోరంట్ల విష్ణు, బొడ్డుపల్లి నాగరాజు, మాచర్ల బిక్షపతి, నవిలా సావిత్ర, చింతోజు ధనమ్మ, బంటు కర్ణాకర్, బొడ్డు ఉపేందర్, బొడ్డు వీరన్న, గోరంట్ల రామయ్య, మన్నెం నరేష్,బంటు కృష్ణ,ఉల్లెందుల ప్రభాకర్, కోల వీరన్న,బొడ్డు గురు బాబు, మన్నెం మల్లేష్, చలమల్ల మహేష్ రెడ్డి, మద్దోజు మురళి, బొడ్డు సురేష్, మరియు యూత్ నాయకులు కాలని వాసులు గ్రామ పెద్దలు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత కల్పించాలి



చిట్యాల, మే 21, మేజర్ న్యూస్: వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మె ల్సీ ఎన్నికలలో బిజెపి బలపరిచిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ కోరారు. మంగళ వారం మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థి సమస్యల కోసం పోరాటం చేసిన వ్యక్తి ప్రేమేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా వ్యవహరించారని ఒకే పార్టీ నమ్ముకుని, నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశాడని పేర్కొన్నారు. మేధావులు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రేమేందర్ రెడ్డి నిగెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్, సాద సదానందం, మైదం శ్రీకాంత్, రాయని శ్రీనివాస్, కేంసారపు ప్రభాకర్, చింతల రాజేందర్, లటికే స్వామి పాల్గొన్నారు.

## మల్లారంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



భీమదేవరపల్లి మే 21 మేజర్ న్యూస్ : హన్మకొండ జిల్లా భీమదేవ రపల్లి మండలంలోని మల్లారం గ్రామంలో పూర్వ విద్యార్థులు 2006-07 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 18 ఏళ్ల తర్వాత ఒకరికొకరు కలుసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులనీ పూర్వవిద్యార్థులంతా కలిసి గురువులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా 18 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థుల ముఖాల్లో ఆనందం కనిపించింది  ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని  2006-2007 బ్యాచ్ విద్యార్థులు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని వచ్చిన ప్రతి ఒక్కరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు.విద్యార్థులను తమ ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు కోరారు.

# క్షేత్రస్థాయిలో రైతులకు విత్తనాలపై అవగాహన కల్పించాలి

### గ్రామస్థాయిలో ప్రతి రోజు అధికారులు విత్తన డీలర్ కేంద్రాలను పర్యవేక్షించాలి

### ఎరువుల కొరత లేకుండా చూడాలి

### ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తిచేయాలి

### జిల్లా ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి



జనగామ అర్బన్, మే 21 , మేజర్ న్యూస్: రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని గానుగు పహాడ్ గ్రామంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. గోపి అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వానాకాలం పంటపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ వానాకాలం పంటపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత వహిస్తోందన్నారు. గ్రామస్థాయిలో ఎప్పటికప్పుడు విత్తనాలు, ఎరువుల కేంద్రాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే స్పందించి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. విడి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయకూడదన్నారు. అదే విధంగా ప్యాక్ చేసిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో రైతులకు విత్తనాలు, ఎరువులపై షార్ట్ ఫిలమ్స్ ద్వారా, పల్లెల్లో రైతు సమావేశాలు ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రైతులు అవగాహన పొందేందుకు గాను రైతు వేదికల్లో పోస్టర్ లు, బ్యానర్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన విత్తనాల ప్యాకింగ్ కవర్, రసీదును రైతులు ఎంతో జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, సీఎస్ శాంతి కుమారి ఆదేశాల మేరకు విత్తనాలు, ఎరువుల డీలర్ లు తప్పనిసరిగా రైతుల వారీగా మూడు రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ స్థాయిలో ప్రతి రోజు ఎంఏఓలు, ఏఈఓలు విత్తనాలు, ఎరువుల డీలర్ కేంద్రాలను సందర్శించి, అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించాలని, క్షుణ్ణంగా రిజిస్టర్ లను తనిఖీ చేయాలని, అదే విధంగా రోజు వారీ నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా కూడా ఎరువుల కొరత లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం పాలకుర్తి మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు గ్రామ పంచాయతీలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం, కొనుగోళ్ల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

ధాన్యం బస్తాలను లారీల్లోకి త్వరితగతిన లోడింగ్ చేసి మిల్లులకు వెంటనే తరలించాలని సూచించారు. రైతులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలుకు సంబంధించి వారి ఖాతాల్లో డబ్బులు జమ అయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకన్న, డీఏఓ వినోద్ కుమార్, డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, పాలకుర్తి తహసీల్దార్ వెంకటేశం, డీటీలు శ్రీనివాస్, దేవా, ఏఈఓలు, రైతులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



కాటారం, మే 21, మేజర్ సూర్య న్యూస్: తాటి చె ట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన కాటా రం మండలంలో ధన్వాడ గ్రామం లో చోటు చేసు కుంది. గ్రామ స్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బుర్ర వెంకటేశం గౌడ్ సోమవారం సాయం త్రం అదే గ్రామంలోని తాటి చెట్టు ఎక్కి కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కాడు ఒక్క సారి మోకు జారిపోవడంతో చెట్టు పైనుండి కిందకు పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజిఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు గీత కార్మికులు కోరారు.

## ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది విధి నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ మే 21 , మేజర్ న్యూస్: ఈ నెల 27న జరగనున్న వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది విధి నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వర్తించనున్న పీవో, ఏపీవో, ఇతర ఎన్నికల సిబ్బందికి ఎన్నికల రోజున నిర్వర్తించే విధి నిర్వహణ, బాధ్యతల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఉంటుందన్నారు. విధుల్లో పాల్గొనే ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పిస్తునట్లు తెలిపారు.





హనుమకొండ ఆర్డీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 26వ తేదీన హనుమకొండ కేడీసీలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సిబ్బంది ఉదయం 7గంటలకు పంపిణీ కేంద్రానికి రావాలన్నారు. 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుంద న్నారు. ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బ్యాలెట్ పేపర్ వినియోగం కనుక పోలింగ్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల న్నారు. ఈ సందర్భంగా ఎన్నికల రోజున పోలింగ్ సిబ్బంది విధి నిర్వహణ గురించి మాస్టర్ ట్రైనర్లు భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాంబాబు, మహేందర్, శ్రీనివాస స్వామి, తదితరులు అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్ష వినియోగాన్ని పి ఓ,ఏపీఓలకు ప్రత్యక్షంగా మాస్టర్ ట్రైనర్లు వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ఆర్డీవోలు డాక్టర్ కె. నారాయణ, వెంకటేష్, వివిధ మండలాల తహసీల్దార్లు, పీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి బాలుడు మృత్యువాత

### దిగ్భ్రాంతిలో కుటుంబ సభ్యులు

### గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు





బయ్యారం మే 21 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని దామర చెరువులో ఈత నేర్చుకోవడానికి వెళ్లిన బాలుడు నీట మునిగి చనిపోయాడని వార్త మండల ప్రజలను ఒక్కసారిగా దిగ్భ్రాంతి గురి చేసింది. వివరాల్లోకెళ్తే జినక గౌతమ్ సన్నాఫ్ జినక లక్ష్మీనారాయణ, గౌతమ్, వేసవి సెలవుల నిమిత్తం ఇంటికి వచ్చి, సరదాగా తన తోటి తమ్ముడితో కలిసి అదే గ్రామ పరిధిలో ఉన్న తామర చెరువులో ఈత నేర్చుకోవాలనే ఆసక్తితో ఈతకి వెళ్ళాడు. ఈత నేర్చుకునే క్రమంలో కొంత నీటి ప్రవాహానికి లోతైన ప్రాంతానికి వెళ్లి నీటిలోచిక్కుకుపోయాడు ఈ విషయాన్ని గమనించిన తోటి తమ్ముడు పెద్దగా అరుపులు కేకలతో గ్రామానికి పరుగు పరుగున వచ్చి అక్కడ జరిగిన విషయాన్ని కాలనీ వాసులకు తెలియజేశాడు. విషయం తెలుసుకున్న కాలనీ వాసులు హుటా హుటిన చెరువు ప్రాంతానికి వెళ్లి బాలుడు నీటి మునిగిన ప్రదేశాన్ని జల్లెడ పట్టి బాలుని వెలికి తీసి ఎరియా ప్రభుత్వ దవాఖానకి తరలించారు. అప్పటికే బాలుడు చనిపోయాడని బయ్యారం ప్రభుత్వ దవాఖాన వైద్యులు నిర్ధారించారు. అనంతరం కుటుంబ మృతదేహాన్ని వారి ఇంటి వద్దకు తీసుకెళ్లారు. ఈ విషాద వార్త విన్న కుటుంబ సభ్యులు ఒక్కసారిగా అక్కడికక్కడే, కుప్పకూలిపోయి కన్నీరుమున్నేరుగా, విలపించారు. చేతికింది వస్తున్న కొడుకు, అన్ని విషయాలపై చురకైనా తమ బిడ్డ,ఇలా మృత్యువాత పడడంతో కుటుంబలో తీరని లోటుగా మారింది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ మౌలానా సంఘటన స్థలాన్ని చేరుకొని ఈ ఘటన ఎలా జరిగిందనే కోణంలో కేసు నమోదు చేసుకొని బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా హనుమండ్ల దిలీప్ రెడ్డి

దుగ్గొండి, మే 21, మేజర్ న్యూస్: తిమ్మంపేట గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా హనుమండ్ల దిలీప్ రెడ్డి, కార్యదర్శిగా మేక రాజ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తిమ్మంపేట గ్రామపార్టీ అధ్యక్షులు రొట్టె రమేష్, ప్రధాన కార్యదర్శి కొలి పాక భాస్కర్ లు తెలిపారు. ఉపాధ్యక్షులు నల్లగొండ కిరణ్, బొంతకృష్ణ, మామునూరు చిరంజీవి, సహాయ కార్యదర్శి కొలిపాక రాంప్రసాద్ , కోశాధికారి దండు రాజేందర్ లను ఏకగ్రీవం ఇంకా ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు బొమ్మినేని నవీన్ ,దండు సంతోష్ కుమార్, సోడా రాజ్ కుమార్, నాంపల్లి ప్రశాంత్, సౌడరపు రాజ్ కుమార్, మామునూరు కళ్యాణ్, దండు సుధాకర్ ,దండు అజయ్ ,దొమ్మాటి ప్రశాంత్, గోషాంగి రాజు, చౌడ రపు రామ్ రాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామ పార్టీ అధ్యక్షులు రొట్టె రమేష్ , ప్రధాన కార్యదర్శి కొలిపాక భాస్కర్ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చెన్నారావుపేట మే 21 (సూర్య మేజర్ న్యూస్): నేడు బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ నర్సంపేట డిఈ శ్రీధర్, చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్ లు మంగళవారం తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 33/11 కెవి చెన్నారావుపేట, అమీనాబాద్ ఉప కేంద్రాలలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

### పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట మే 21 (సూర్య మేజర్ న్యూస్): భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అందించిన సేవలను కొనియాడారు. తదనంతరం అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, నాయకులు పోలెపల్లి బిక్షపతి, కుండె కుమార స్వామి, బొంత శ్రీను, కోరె కుమారస్వామి, జోరు వీరయ్య, చెవ్వ వెంకటేశ్వర్లు, ననుమాస కరుణాకర్, వీరస్వామి, కేతిడి జైపాల్ రెడ్డి, లక్క విజయ్, గుగులోతు ఈర్య, బండి పద్మ, శ్రీనివాస్ రెడ్డి, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం



పర్వతగిరి (మే 21 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని పర్వతగిరి మం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో స్వర్గీయ భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమారం ఎంపీటీసీ సరోజన లక్ష్మణ్ నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్ చల్లా వెంకన్న మాసాని యాకూబ్ బి కనకరాజు అనిల్ బిక్షపతి తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

బచ్చన్నపేట మే 21 ( మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రములోని కాంగ్రెస్ పార్టీ గద్దె వద్ద స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.రాజీవ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన అడుగు జాడలో నడవాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు మహాత్మ చారి క్రరే నరేష్ లు ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, టౌన్ ఉపాధ్యక్షులు కవ్వం రాజిరెడ్డి ,గంధమల కిష్ట య్య, ఎండి గౌస్ లక్కర్స్ వెంకటేష్,, ఎండి యూసుఫ్ ,దాచేపల్లి రాజ య్య, గుర్రపు బాలరాజు, నర్రా మహేందర్ రెడ్డి ,బోడిగం వెంకట రెడ్డి, భాస్కరా చారి, దిడ్డిగ రమేష్, అవధూత శ్రీనివాస్, దేవరకొండ రమేష్, నీల మల్లేశం, అల్వాల్ ఉప్పలయ్య, సూత్రమే రామకృష్ణ, మోహిన్ రెడ్డి, ఎండి యాకూబ్, మినాపురం సిద్దులు, వేముల భద్రయ్య, కొండ హరికృష్ణ, జంగిటి సిద్ధులు, అల్వాల బిక్షపతి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బుద్ధారం ముదిరాజ్ కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



గణపురం మే 21 మేజర్ న్యూస్ సూర్య: బుద్ధారం ముదిరాజ్ కుల పెద్దమనుషులుగా నిరటి గున్ని ముదిరాజ్, అచ్చునూరి రమేష్ ముదిరాజ్ లను ముదిరాజ్ కుల సంఘం సమక్షంలో ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు పెద్దమనుషులను మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అల్లం స్వామి ముదిరాజ్, అచ్చునురి సారంగపాణి, డైరెక్టర్ అచ్చునురి సంపత్, కట్ల రాజు,కట్ల పవన్, మల్లవేణి రాంబాబు, సదయ్య, రమేష్, ప్రశాంత్, పోషలు, పెద్ద రమేష్, మాల నర్సయ్య ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో తీన్మార్ మల్లన్నను గెలిపిద్దాం



వెంకటాపురం నూగూరు మే 21 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్య ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మల్లన్నను గెలిపించుకునే బాధ్యత మనందిరిపై ఉందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేసే విధంగా పనిచేయాలని సూచిం చారు. సమావేశంలో పిఎసియస్ అధ్యక్షుడు చిడెం మోహన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మన్యం సునీల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిడెం శివ , ఎంపీటీసీ గార్లపాటిరవి మరియు యువ నాయకులు బాలసాని వేణు, రమేష్ పాల్గొన్నారు.

## సఖి అవగాహన కార్యక్రమం



వేలేరు మే 21 సూర్య న్యూస్ : సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మరియు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్ నిర్వహింపబడింది.వేలేరు మండలం లోని ఎర్రబెల్లి గ్రామం లో సఖివన్ స్టాప్ సెంటర్ యొక్క అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహనా సదస్సు సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు ను అందించిన సేవలను గురించి వివరించడం జరిగింది.సఖి సెంటర్ కేసు వర్కర్ హరిత మాట్లాడుతూ ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ కౌన్సిలింగ్ సహాయం వైద్య సహాయం న్యాయ సహాయం పోలీస్ సహాయం తాత్కాలిక వసతి ఈ విధంగా ఐదు రకాల సేవలను సఖి సెంటర్ ద్వారా వినియోగించుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా గృహహింస చట్టం గురించి వివరిస్తూ చట్టాలను ప్రతి ఒక్క మహిళా వినియోగించుకోవాల్సిందిగా బాధిత మహిళలు ఎవరైనా కూడా సఖి సెంటర్ వద్దకు వచ్చి తమ యొక్క సమస్యలను పరిష్కరించుకో వలసిందిగా చెప్పడం జరిగింది. అత్యవసర పరిస్థితులలో 181 నెంబర్ కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ కల్పిస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం నందు సీసీ వివో ,షగ్ గ్రూప్ మెంబెర్స్ పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



### రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ పి. గోపీ



వర్ధన్నపేట, 21 మే(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ ఐకెపి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆయన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ పి. గోపీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు గురించి రైతులతో నేరుగా మాట్లాడారు. జూన్ మొదటి వారంలోగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందశాతం కొనుగోళ్లు పూర్తి కావాలని,ఎక్కడ రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని,



సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేస్తూ ధాన్యం అమ్మిన రైతులకు సత్వరమే డబ్బులు అందేలా చూడాలన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా అందుబాటులో ఉంచుకోవాలని, అలాగే ప్రభుత్వం నిర్దేశించిన కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈప్రక్రియ దాదాపు వందశాతం పూర్తయ్యే లా అదనపు కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.14158.80 క్వింటాళ్ల ధాన్యం సేకరించి రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని ,అదేవిధంగా ఖరీఫ్ 2023-24 లో 14992 క్వింటాళ్ల ధాన్యం 275 మంది రైతుల నుండి సేకరించి 3.28 కోట్ల రూపాయలు చెల్లించామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కౌసల్య దేవి జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయల్, జిల్లా పౌరసరఫరాల అధికారి శివ ప్రసాద్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యా రాణి, సహాయ పౌరసరఫరాల అధికారి షా ఫైసల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

కేసముద్రం, మే 21 ,మేజర్ న్యూస్ (సూర్య): దివంగత మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ 34వ,వర్ధంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు రావుల మురళి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించచారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ..నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి,డిజిటల్ ఇండియా, కంప్యూటర్ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, మహమ్మద్ అయుబ్ ఖాన్,మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, కాటం రాంరెడ్డి, తరాల సుధాకర్,గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి, కొండ సురేష్, రాజులపాటి మల్లయ్య, మహమ్మద్ నవాజ్ అహ్మద్, వెలిశాల కమల్, ఎలేందర్,కనుకల రాంబాబు,బోడ విక్కి, తోకల నాగిరెడ్డి,హనుమ, సుందర్ వెంకన్న,ఆగే చిన్న వెంకన్న, ప్రభు,బాల్ మోహన్,పందుల సారయ్య, మణి తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

